



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

పేదలకు భారాలు... పెద్దలకు లాభాలు

- పాలకుల వైఖరిని నిరసిస్తూ సచివాలయాల ఎదుట సిపిఎం ధర్నాలు

- 4న కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ / విలేకరులు

పేదలపై వివిధ రకాల భారాలు మోపి బడా పెట్టుబడి దారులకు రాయితీలు ప్రకటించి లాభాలు సమకూరుస్తున్నారని సిపిఎం నాయకులు విమర్శించారు. సిపిఎం చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా వ్యాప్తంగా సచివాలయాల ఎదుట నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు , జిల్లా నాయకులు జిల్లాలోని అన్ని సచివాలయాల ముందు నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ పాలకులు పేదలపై భారాలు మోపి బడాపెట్టుబడి దారులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. అత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, కరెంట్ బిల్లులు తగ్గించాలని, రూ.400 వంట గ్యాస్ ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలని, పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, ఇంటి పన్ను కొళాయి పన్ను తగ్గించి, చెత్త పన్ను రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సచివాలయాల ఎదుట నిరసన తెలిపామన్నారు. ఇప్పటికైనా అన్ని రకాల ధరకు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలకు పాలకులు దిగిరాకపోతే ఈనెల 4న జిల్లా కలెక్టరేట్ ఎదుట అన్ని సంఘాల ప్రజలను, మేధావులకు కలుపుకుని పెద్ద ఎత్తున్న ధర్నా చేస్తామని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే ఆంతోళన ఉధృతం చేస్తామన్నారు. కర్నూలు పరిధిలోని 43వ వార్డు ఇందిరాగాంధీ నగర్ 109, 113 సచివాలయాల ఎదుట వార్డు కార్యదర్శి వి.శంకర్ అధ్యక్షతన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను మరిచి కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై భారాలు వేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200 పెంచారని ఇప్పుడు ఓట్లు కోసం రూ.200 తగ్గిస్తామని చుప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఒక గ్యాస్ సిలిండర్ రూ.400 ఇవ్వాలని డిమ్యాండ్ చేశారు. రూ.50 పైసలకు యూనిట్ కరెంట్ ఉన్నదానిని ఏకంగా రూ.6 పెంచారని ఇది ప్రజలకు మోయలేని భారంగా మారిందని అన్నారు. వెంటనే పెంచిన కరెంటు చార్జీలను రద్దు చేయాలని ఒక యూనిట్ కరెంటు ఒక రూపాయికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని, యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కర్నూలు ప్రజలపై వేసిన బారాలు తగ్గించకుంటే రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సిపిఎం కర్నూలు న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు. పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కె. అరుణ మాట్లాడారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు. ధరలుతగ్గించడానికి ,చేతగాని బిజెపి, వైసిపి, ప్రభుత్వాలను నిలదీయడానికి ,యువతి యువకులకు, ఉపాధి పరిశ్రమలు ,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీకై, సెప్టెంబర్ 4న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి .గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని రెండవ వార్డు పెద్ద మార్కెట్ సమీపమున ఉన్న సచివాలయం, ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. డి. గౌస్ దేశాయ్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్ ధరలను, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇష్టానుసారంగా, ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజానీకం పై మోయలేని భారాలు వేస్తుందని , నిత్యావసర వస్తువుల ధరలు రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పెంచుతుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రవేట్ వ్యక్తులకు లేదా కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం ప్రభుత్వాలు చేస్తా ఉన్నాయని, కేంద్రంలోని ప్రభుత్వ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మే తీరుతామని, ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని, ప్రత్యేక విభజన హామీలు అమలు చేసేదే లేదని, నిస్సిగ్గుగా కేంద్ర ప్రభుత్వం చెప్తున్నప్పటికీ ఏమాత్రం వైసిపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వానికి తానా అంటే తందానా అంటూ వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి .నారాయణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ షరీఫ్ లు మాట్లాడారు.



సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

మోడీ, జగన్‌ను గద్దె దించాలి

- రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి

- బస్సు యాత్ర బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

దేశంలో మోడీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. సిపిఐ బస్సుయాత్ర సందర్భంగా కర్నూలు అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశానికి ప్రమాదకరంగా తయారైందన్నారు. మోడీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తారని తెలిపారు. పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కేంద్ర కేబినెట్‌లో ఒక్క ముస్లిం కూడా లేరన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని విమర్శించారు. మైనార్టీలు చచ్చినా పట్టించుకోని ప్రధాని దేశానికి అవసరమా అని ప్రశ్నించారు. తొమ్మిదిన్నర ఏళ్లలో ఒక్క మంచి పనయినా చేశారా అని నిలదీశారు. అదానీ, అంబానీలకు ఊడిగం చేశారన్నారు. మోడీ ఒక చేయి ఎత్తమంటే రాష్ట్రంలో జగన్ రెండు చేతులూ ఎత్తుతున్నారని మండిపడ్డారు. కర్నూలులో హైకోర్టు పెట్టడానికి ఎవరు అడ్డం వచ్చారని ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదన వెళ్లిందా అని ప్రశ్నించారు. ఎలాంటి ప్రతిపాదన రాలేదని పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి ప్రకటన చేశారన్నారు. అమరావతి అభివృద్ధి కాకుండా చేశారని, విశాఖలో కొండలకు గుండ్లు కొడుతున్నారని తెలిపారు. పరదాలు, పోలీసులతో వచ్చే జగన్ సింగిల్‌గా వచ్చే సింహమా అని ప్రశ్నించారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని, ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయలేదని, ఉపాధి కల్పించలేదని తెలిపారు. కర్నూలు నగరంలో పేదలు జానెడు స్థలం కోసం పోరాటం చేస్తున్నారని, ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేల కు ఇది కనబడడం లేదా అని ప్రశ్నించారు.

జిల్లా అభివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి

రాబోయే కాలంలో జిల్లా అభివృద్ధి కోసం పోరాడేందుకు వామపక్షాలు సిద్ధంగా ఉంటాయని, అందుకు ప్రజలు సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి కోరారు. ఆయన మాట్లాడుతూ.. మోడీ, జగన్ ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్యాస్ ధర రూ.800 పెంచి, రూ.200 తగ్గించడం కన్నా దౌర్భాగ్యం ఏమన్న ఉందా ప్రశ్నించారు. ధరలు తగ్గించకపోగా, ఉద్యోగాలు ఇవ్వకపోగా, 1.70 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయని చెప్పారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను హింసిస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఖండించలేదని, రాష్ట్రాన్ని పరిపాలించడానికి మాత్రం ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎవరూ ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల గురించి మాట్లాడడం లేదని విమర్శించారు. కర్నూలు జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, కె.రామాంజనేయులు, వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ముగిసిన గవర్నర్ పర్యటన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకొని గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం బెంగళూరుకు వెళ్లారు. గవర్నర్ మంత్రాలయం నుంచి నేరుగా కర్నూలు నగరంలోని పోలీసు అతిథి గృహానికి చేరుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎస్పీ జి.కృష్ణ కాంత్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కంగాటి శ్రీదేవి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్‌లు వీడ్కోలు పలికారు. నేరుగా ఓర్వకల్ విమానాశ్రయానికి చేరుకుని బెంగళూరుకు ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు.



గవర్నర్‌కు వీడ్కోలు పలుకుతున్న మంత్రి బుగ్గన, జడ్‌పి ఛైర్మన్ పాపిరెడ్డి

జొన్నగిరిలో మరో వజ్రం లభ్యం

- రూ.1.5 లక్షలకు కొనుగోలు చేసిన వ్యాపారి..?

ప్రజాశక్తి -తుగ్గలి

తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో శుక్రవారం మరొక రైతుకు అత్యంత విలువైన వజ్రం లభ్యమైంది. ఆ వజ్రాన్ని అదే గ్రామానికి చెందిన ఒక వ్యాపారి రూ.1.5 లక్షలకు, మూడు జతలు చెవుల కమ్ములకు కొన్నట్లు తెలుస్తోంది. వజ్రాల విలువ తెలియని అమాయక ప్రజలు తక్కువ రేట్లకే వ్యాపారుల చేతుల్లో పెడుతున్నారు. వర్షం పడితే చాలు జొన్నగిరి, పగిడిరాయి,బొళ్ళవానపల్లె, ఉప్పర్లపల్లె, ఎర్రగుడి, రాంపురం తదితర గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో అత్యంత విలువైన వజ్రాలు లభ్యమవుతున్నాయి. ఈ వజ్రాలను అనంతపురం జిల్లా గుత్తి, కర్నూలు జిల్లా మద్దికేర మండలం పెరవలి, తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామానికి చెందిన వ్యాపారులు ఈ వజ్రాలను కొనుగోలు చేస్తుంటారు. ఇంత బహిరంగంగా జరుగుతున్న వజ్రాల వ్యాపారంను అటు రెవెన్యూ ఇటు పోలీస్ శాఖ పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యాంగ అత్యంత విలువైన వజ్రాల సైతం తక్కువ రేట్లుకు కొంటూన్నట్లు తెలుస్తుంది.

పార్టీని పటిష్టంగా ముందుకు నడిపించు

- బిటి నాయుడుకు కెఇ.కృష్ణమూర్తి సూచన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జిల్లాలో టిడిపిని బలోపేతం చేసి ముందుకు నడిపించాలని మాజీ డిప్యూటి సిఎం కెఇ. కృష్ణమూర్తి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడుకు సూచించారు. శుక్రవారం జిల్లా టిడిపి కార్యాలయాన్ని కెఇ. కృష్ణమూర్తి సందర్శించారు. ఈ సంధర్భంగా తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంమ్మెల్సీ బిటి.నాయుడు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి స్వాగతం పలికారు. కెఇ.కృష్ణమూర్తి, బిటి.నాయుడును అభినందిస్తూ జిల్లాలో పార్టీ సంస్థాగత విషయాలు, రాజకీయ అంశాల గురించి చర్చించారు. రానున్న ఎన్నికలలో 7 అసెంబ్లీ స్థానాలు, 1 పార్లమెంట్ స్థానం గెలిచేందుకు ఏ విధంగా ముందుకు వెళ్ళాలి అనే అంశంపై చర్చించారు.



బిటి.నాయుడుతో చర్చిస్తున్న మాజీ డిప్యూటీ సిఎం కెఇ.కృష్ణమూర్తి



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన కల్లూరు అర్బన్ 28 వ వార్డు దూపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం దూపాడు గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, రూ.60 లక్షలతో డ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బివై. రామయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ నారాయణ రెడ్డి,దూపాడు నాగేశ్వర రెడ్డి,లక్ష్మీపురం సత్యంరెడ్డి, మహేశ్వర రెడ్డి,పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, కల్లూరు జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివశంకర రెడ్డి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి, కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎ.నాగలక్ష్మీ రెడ్డి, కార్పొరేటర్ వైసిపి మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ గాజుల శ్వేతారెడ్డి, కల్లూరు మండల జెసిఎస్ ఇంఛార్జ్ కేశవరెడ్డి, జెసిఎస్ కల్లూరు అర్బన్ ఇంఛార్జ్ వై కా పా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత రెడ్డి, వైసిపి యువజన విభాగం నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దుల శివారెడ్డి, పార్టీ కర్నూలు జిల్లా ఎక్సిక్యూటివ్ మెంబర్ హనుమంతు , తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 5న రాష్ట్ర స్థాయిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు కర్నూలు జిల్లా నుండి ఇద్దరు ఎంపిక అయ్యారు. అందులో వెల్దుర్తి మండలంలోని పులగుమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఉపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి ఎంపిక అయ్యారు. మరొకరు గొనగండ్ల ఎంపిపిఎస్ పాఠశాలలో పనిచేసే ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం.విజయభాస్కర్ ఎంపికయ్యారు.

కౌలు రైతులకు రైతు భరోసా కింద రూ.5.22 కోట్లు

ఇన్‌ఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని 6,965 మంది కౌలు రైతులకు అండగా ఉండేందుకు గాను రూ.5.22 కోట్ల నేరుగా వారి ఖాతాలలోకి రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ రైతు భరోసా కింద రైతులకు ఆర్థిక సాయం విడుదల కార్యక్రమాన్ని సిఎం జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం నుండి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ సిహెచ్. శిరోమణి మద్దయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా పథకం కింద కౌలు రైతులకు ఐదవ ఏడాది మొదటి విడత ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేసిందన్నారు. ఎటువంటి సొంత భూమి లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి పెట్టుబడి సాయంగా వారికి ఆర్థిక చేయూతను ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో సిఆర్‌పిసి కార్డులు పొందిన 6,701 కౌలు రైతులకు రూ.7,500 చొప్పున రూ.5.02 కోట్లు, దేవాదాయ భూములు సాగు చేస్తున్న 264 రైతులకు రూ.7,500 చొప్పున రూ.0.19 కోట్లు వారి ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు అవసరమైన ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేయడంతో పాటు పంట పెంపకంలో భాగంగా రైతులకు అవసరమైన సలహా, సూచనలు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం రూ.5.22 కోట్ల మెగా చెక్కును కౌలు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఎపిఎంఐపి పిడి ఉమాదేవి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్రరావు, కౌలు రైతులు పాల్గొన్నారు.



కౌలు రైతులకు చెక్కును అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , కాటసాని

అర్హులు అయితే ఇంటివద్దకే సంక్షేమం : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అర్హత ఉంటే చాలు ఏ నాయకుని సిఫార్సులు అవసరం లేకుండానే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి అని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. జగనన్న పెన్షన్ కానుక పథకానికి ఎంపికైన నూతన లబ్ధిదారులకు శుక్రవారం ఆయన తన కార్యాలయంలో పెన్షన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వెనుకాడదని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క ఫించన్ కావాలంటే జన్మభూమి కమిటీలు, ఎవరైనా చనిపోతేనే ఫించన్లు అందించిన వ్యక్తి చంద్రబాబు ఒక్కరే అని విమర్శించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా సచివాలయం, వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే ఫించన్లు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ షాషావలి, 3వ వార్డ్ ఇంచార్జి ఖాదర్ బాషా, కో-ఆప్షన్ మెంబర్ శ్రీరాములు, 52వ వార్డ్ ఇంచార్జి మహేష్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌యులో 113 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో 113 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం ముద్ర వేస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. యూనివర్సిటీ పరిధిలోని 16 ప్రొఫెసర్లు, 28 అసోసియేట్ ప్రొఫెసర్లు, 68 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందని రాష్ట్ర ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శి శ్యామల రావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉర్దూవర్సిటీ పాలక మండలి ఏర్పాటు

డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ తొలి పాలక మండలిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి జె.శ్యామల రావు జిఓ ఎం ఎస్. నెంబర్ : 79 ఉత్తర్వులను జారీ చేసినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. పాలక మండలి సభ్యులుగా విద్యావేత్త ఉస్మానియా కళాశాల కరెస్పాండెంట్ అజ్రాజావీద్, పారిశ్రామికవేత్త ఎన్.నవీద్ పర్వేజ్, న్యాయవాది జిఎండి.ఇబ్రహీం నియమితులైనట్లు తెలిపారు. మూడేళ్ల పాటు సభ్యులుగా కొనసాగుతారని రిజిస్ట్రార్ తెలిపారు.

జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకి ఫీజుల్లో 60 శాతం రాయితీ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎపిజెఎఫ్ నేతలు రామకృష్ణ, సాయికుమార్ నాయుడు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామస్వామి, శ్రీనాథ్ రెడ్డి, డిఎస్ ప్రసాదరావు, ఉరుకుందు, నందకిషోర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఇంచార్జ్ కలెక్టర్‌ను వారు కలిసి వినతిపత్రం సమర్పించారు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించి తగిన న్యాయం చేయాల్సిందిగా కోరారు.



టిడిపి మేనిఫెస్టో వివరిస్తున్న టిజి.భరత్

ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు ష్యూరిటీ

టిడిపి కర్నూలు ఇన్చార్జి టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మారుతుందని చంద్రబాబు నాయుడు ష్యూరిటీ ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి. భరత్ అన్నారు. నగరంలోని వన్ టౌన్ పరిధిలోని 8 వార్డు పరిధిలో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిశారు. టిడిపి మేనిఫెస్టో వివరించారు. టిజి భరత్ మాట్లాడుతూ పేద ప్రజల బతుకులు మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్ర ఇప్పుడున్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు మున్సిపాలిటీ మీటింగ్‌కు సంబంధించిన మాట్లాడుతూ అజెండా సభ్యులకు ఒక రోజు ముందు ఇవ్వడం కరెక్టు కాదని.. వారం రోజుల ముందు సభ్యులకు ఇస్తే క్షుణ్ణంగా చదవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేశ్, టిడిపి నేతలు రమేష్, మల్లి, వెంకటేశ్వర్లు, మంజు, లక్ష్మీనారాయణ, జుబెయిర్, అశోక్, అభిలాశ్, సురేష్, హరి, ఎల్లయ్య, శ్రీకాంత్, శ్రీదేవి, నాగార్జున, శంకర్, శాంతి, షాకిర్, జుబేర్, కిట్టు, ఓంనాథ్, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సూపరిన్‌టెన్‌డెంట్ గా శ్రీనివాసులు

ప్రజాశక్తి- సి బెళగల్

సిబెళగల్ మండల పరిషత్ సూపరిన్‌టెన్‌డెంట్ గా ఇ.శ్రీనివాసులు శుక్రవారం ఇఒఆర్‌డి సందీప్, సిబ్బంది సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు పనిచేస్తున్న అధికారి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కార్యాలయంలో మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మీడియాతో పేర్కొన్నారు.



ఉపాధ్యాయుడు సస్పెన్షన్

కర్నూలు కలెక్టరేట్ : తెలంగాణ రాష్ట్రంలో కేసు నమోదయి రిమాండ్‌లో ఉన్నఉపాధ్యాయుడు వి.రమణారెడ్డిని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి నుండి సదరు ఉపాధ్యాయుడు రిమాండ్‌లో ఉండడంతో అతనిని విధుల్లో నుండి సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు. గూడూరు మండలంలోని బూడిదపాడులోని ఎంపియుపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న వి.రమణారెడ్డిని సస్పెన్షన్ చేశామన్నారు.

ఎండిపోతున్న పంటలు

- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

- కర్నూలు - బళ్లారి రహదారిపై బైఠాయించిన రైతులు

ప్రజాశక్తి - దేవనకొండ



రైతులతో కలిసి ఆందోళన చేస్తున్న రామకృష్ణ

ప్రభుత్వ విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం కర్నూలు - బళ్లారి రహదారిపై ఈదుల దేవరబండ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. పంటలకు సరిపడే విద్యుత్ సరఫరా చేయాలని, రైతుల పట్ల ప్రభుత్వ విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరి నశించాలని రైతులు నినాదాలు చేశారు. ప్రయాణికులకు కొంత అసౌకర్యమైనప్పటికీ రైతుల ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. వైసిపి రైతుల ప్రభుత్వమని గొప్పలు చెబుతూ రైతుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామని కనీసం గంట, రెండు గంటలు కూడా నిలకడగా విద్యుత్ సరఫరా చేయకపోవడం దారుణమన్నారు. స్థానిక విద్యుత్ శాఖ అధికారులు బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రైతులు పదేపదే అధికారులకు విన్నవించినా విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలని కోరారు.

చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ

ప్రభుత్వ బాధ్యత : ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులో 'పోషణ్ అభియాన్'ను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, మహిళా కమిషనర్ మెంబర్ రూఖియ బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆరోగ్యం, వ్యాధులు, పోషకాహార లోపం నివారణకు, రోగనిరోధక శక్తిని పెంపొందించే పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. అనంతరం ఆరేళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఈహెచ్ఎస్ డిస్పెన్సరీ ప్రారంభం

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో ఈహెచ్ఎస్ డిస్పెన్సరీని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

దళితుల హక్కుల సాధన లక్ష్యం : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దళితుల హక్కుల సాధన కెవిపిఎస్ లక్ష్యమని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం పేర్కొన్నారు. దళితుల రక్షణ యాత్ర సందర్భంగా శుక్రవారం సోమప్ప సర్కిల్‌లో కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. దేవసహాయం ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. కనకవీడు రాజు, గోనెగండ్ల కరుణాకర్, పూజారి నాగప్ప, సుమాల ఆంథోని, సుమాల రాజు, గుంటప్ప, మున్సిపల్ నాగరాజు, కలగొట్ల ఈరన్న, పురుషోత్తం, ఎం.రంగన్న, ఎం.రాజా, రమేష్, గుడికల్, ఆనంద్, ఎం.వినోద్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

ప్రజాశక్తి - చిప్పగిరి

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి బాలన్న సూచించారు. శుక్రవారం సచివాలయ సిబ్బందితో కలిసి నేమకల్లు గ్రామసులకు అవగాహన కల్పించారు. నేమకల్లు గ్రామ ప్రధాన రహదారుల్లో నివసించే కుటుంబాలకు చెందిన వారు రోజూ బట్టలు ఉతికి వేస్ట్ నీటిని, చెత్తాచెదారాన్ని బయటకు వేస్తున్నారు. వారికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా [illegible] పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెబుతోందని తెలిపారు. ప్రజలు ఖాతరు చేయడం లేదని, నోటీసులు అందజేస్తున్నా పెడచెవున పెడుతున్నారని చెప్పారు. అలా చేయడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. ఇంటి దగ్గరే చిన్నగా ఇంకుడు గుంతలు తవ్వుకొని అందులో వేస్ట్ నీటిని విడుచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. మహిళ సంరక్షకులు పావని, సచివాలయ అధికారులు దినేష్, రాజేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.



నోటీసులు అందజేస్తున్న అధికారులు

ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా 'సమరభేరి'

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజలపై భారాలు వేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై 'సమరభేరి' నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు, జిల్లా నాయకులు గోవిందు తెలిపారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, అధిక ధరలు తగ్గించాలని శుక్రవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని 3, 4, 11, 12, 21, 26వ వార్డు సచివాలయాల కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. సచివాలయాల ఎదుట విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు ప్రజలపై విపరీతమైన భారాలు వేయడం దారుణమని తెలిపారు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ అనుమతిని పక్కనపెట్టి ప్రతి యూనిట్‌పై 40 పైసల చొప్పున విద్యుత్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైందని చెప్పారు. అలాగే రాబోయే కాలంలో విద్యుత్ చార్జీలు ప్రీపెయిడ్ రీచార్జీ పేరుతో వడ్డన జరగనుందని తెలిపారు. స్మార్ట్ మీటర్ల పేరుతో మరింత భారాలు ప్రజలపై పడనున్నాయని చెప్పారు. చేనేత కార్మిక సంఘం నాయకులు కృష్ణ, లక్ష్మన్న, శ్రీధర్, భూషప్ప, వడ్డే నగేష్, పంపన్న, గోవిందు, రైతు సంఘం నాయకులు లక్ష్మీ నరసయ్య, వలీ, రాముడు, అబ్దుల్లా, రమేష్, సిఐటియు నాయకులు రాముడు, రాజు, డివైఎఫ్ఐ నాయకులు రవి పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని ఆయా సచివాలయాల కార్యదర్శులకు ఓ ఉద్యమంగా వినతిపత్రాలను అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న, పట్టణ కమిటీ నాయకులు వీరేష్, కృష్ణమూర్తి, నాగేంద్ర, శ్రీనివాసులు, నాగరాజు, ఇక్బాల్ మాట్లాడారు. నాగరాజు, గౌస్, మల్లయ్య, ఉరుకుంద, హరి, మహ్మద్, అంజిని, కాలనీవాసులు పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని ఢణాపురం, పెద్దహరివాణం, మదిరే, కుప్పగల్లు, పెద్దతుంబలం గ్రామాల్లో సచివాలయాల ముందు ఆందోళన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, మండల కార్యదర్శి కె.లింగన్న, మండల నాయకులు శేఖర్, చిన్న తిక్కన్న, తిక్కప్ప, హనుమంతు రెడ్డి, శాఖ కార్యదర్శులు ముత్తన్న, శ్రీనివాసులు, వెంకటేశులు పాల్గొన్నారు. **నందవరం** మండల కమిటీ ఆధ్వర్యంలో నాగలదిన్నె 1, 2, కనకవీడు, పొనకలదిన్నె, నందవరం సచివాలయ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సిపిఎం జిల్లా నాయకులు గురు శేఖర్, మండల నాయకులు ఎల్లేష్, నాగలదిన్నె శాఖ కార్యదర్శి రవి, నరేష్, సంతోష్, కొండన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజు, మండల నాయకులు నాగన్న, ఎపి రజక వృత్తిదారుల సంఘం నాయకులు గోవిందు, దేవపుత్ర, పొనకలదిన్నె శాఖ కార్యదర్శి పెద్దయ్య, నరసింహులు, ఈరన్న పాల్గొన్నారు. **కోసిగి** సచివాలయ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ వీరేష్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కన్వీనర్ రాముడు, నాయకులు వీరేష్, రామకోటి, షిండే హనుమంతు, వెంకటేష్, కర్రెప్ప, గోపాల్, తాయన్న, ఆదెప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు. **హాలహర్వి** పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. **పెద్దకడబూరు** మండలంలోని బసలదొడ్డి, చిన్నతుంబళం, నౌలేకల్ సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, నాయకులు దేవదాసు, హనుమంతు, నాయకులు బసలదొడ్డి వెంకటేష్, నౌలేకల్ నాగిరెడ్డి, రాజేంద్ర, నారాయణ పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - ఆస్పరి

అర్హులైన 16 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లను సర్పంచి మూలింటి రాధమ్మ, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, జడ్‌పిటిసి దొరబాబు, మండల కన్వీనర్ పెద్దయ్య చేతుల మీదుగా శుక్రవారం సచివాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోయే 2024లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామాంజనేయులు, వైసిపి నాయకులు కేశవ రెడ్డి, తిమ్మప్ప, సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ బాలనాయక్ పాల్గొన్నారు. **నందవరం** మండలంలోని ముగతి, గురజాల గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. డయాలసిస్‌తో బాధపడుతున్న గొల్ల రంగన్నకు రూ.10 వేల పింఛను అందజేశారు. వైసిపి బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, ముగతి సర్పంచి ముగతి విరుపాక్షిరెడ్డి, గురజాల సర్పంచి వీరస్వామి, వైసిపి నాయకులు రాజారెడ్డి, నరసింహారెడ్డి, చిన్న నరసింహులు, జాను పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి - దేవనకొండ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. మంత్రి జయరామ్, ఆయన సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా రూ.42 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, గ్రామ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. పల్లెదొడ్డి, గద్దెరాళ్ల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. పల్లెదొడ్డి గ్రామంలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 'గడపగడపకు' మంజూరయ్యే నిధులతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు. తహశీల్దార్ వెంకటేష్ నాయక్, ఎఒ సురేష్ బాబు, ఎపిఒ కృష్ణమూర్తి, ఎపిఎం రమేష్, జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుముంబా, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, సర్పంచి రంగస్వామి, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, వైసిపి నాయకులు దివాకర్ నాయుడు, ప్రేమ నాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, టోపీ యూసుఫ్ బాష, రామచంద్ర, చంద్రన్న, కొత్తపేట బాబు, తిమ్మప్ప పాల్గొన్నారు.

మంచి దిగుబడి రావాలి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

- కూరగాయల మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఆస్పరి

వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు వేసిన పంటలు మంచి దిగుబడి రావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ ఆకాంక్షించారు. శుక్రవారం దేవనకొండ మండలం పల్లెదొడ్డి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' ముగించుకొని ఆలూరుకు వెళ్తున్న మంత్రి ఆస్పరి కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని తెలిపారు. ముందుగా జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను, వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామిని సన్మానించారు. మాజీ జడ్‌పిటిసి రాంభీంనాయుడు, రైతులు



మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను సన్మానిస్తున్న రాఘవేంద్ర

పర్యాటక కేంద్రంగా రాంజల

- ఛైర్మన్ శాంత, వైసిపి నాయకులు జయమనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన రాంజల ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.5 కోట్లతో రెండు దశల్లో చేపట్టే రాంజల అభివృద్ధి పనులకు, పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారని చెప్పారు. రాంజల చెరువు ప్రాంతంలో చిన్న పిల్లలు ఆడుకొనేందుకు ఆట వస్తువులు, సిటీలో మాదిరిగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మొదటి దశలో రూ.2.5 కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు. ఏడాదిలోపు అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే కుడా ద్వారా మంజూరైన రూ.25 లక్షలతో ఎల్‌ఐజి కాలనీలో పార్కు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వివరించారు. రాంజల చెరువులో చేపల వేటకు వెళ్లకుండా చేస్తున్నామని, ప్రత్యేకంగా నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. వైస్ ఛైర్మన్లు ఎంఎంజి.గౌస్, నరసింహులు, మున్సిపల్ ఇంజినీర్లు రాజశేఖర్, వైసిపి సీనియర్ నాయకులు రామలింగేశ్వర యాదవ్, ఆర్‌టిసి రహీం, కౌన్సిలర్లు వైజి.బాలాజీ, ఫయాజ్ అహ్మద్, చలపతి, రాజేశ్వర్ రెడ్డి, చిన్న, సురేష్, రఘునాథ్ రెడ్డి, వసీం పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న నాయకులు

అధిక రైతులకు లబ్ధి

- ఎఒ వరప్రసాద్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి

ప్రజాశక్తి- పెద్దకడబూరు

మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి అధిక సంఖ్యలో కౌలురైతులు లబ్ధి పొందారని ఎఒ ఎం.వరప్రసాద్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదల చేసినట్లు చెప్పారు. కౌలు రైతు పత్రాలు పొందిన రైతులు పంట నమోదు చేసుకుంటే నష్టపరిహారం పొందవచ్చని చెప్పారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి అధిక సంఖ్యలో కౌలు రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. కౌలు రైతులకు రుణాలు కూడా మంజూరు చేసే విధంగా చూడాలని బ్యాంకు అధికారులను కోరారు.

'పొలంబడి'తో అధిక దిగుబడి


హాలహర్వి : తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికరాదాయం, నాణ్యమైన దిగుబడి పొందడం పొలంబడి ముఖ్య ఉద్దేశమని ఎఒ శివశంకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బిలేహాళ్ గ్రామంలో గంగాధర్ గౌడ్ పత్తి పంట పొలంలో పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సహజ సిద్ధమైన వనరులతో సాగు చేయడం పొలంబడి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భూసార పరీక్షను బట్టి ఎరువులు వాడాలని చెప్పారు. రైతులు, విఎఎ రాజేంద్ర, వాలంటీరు ప్రభాకర్ పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రానికి మేలు...


- 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోనిరూరల్


టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని గణేకల్ గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా మీనాక్షి నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ చిహ్నం సైకిల్ రెండు చక్రాల్లో ఒకటి సంక్షేమం, మరొకటి అభివృద్ధి అని తెలిపారు. 'ఒక్కఛాన్స్' పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని చెప్పారు. జగన్ చేతగానితనం వల్ల రాష్ట్రం నేడు అధోపాతాళానికి పడిపోయిందన్నారు. భస్మాసుర పాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక, మహిళా సాధికారత, భద్రత అటకెక్కిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, వ్యాపార రంగంలో పెట్టుబడుల ఊసే లేదని తెలిపారు. సాఫ్ట్‌వేర్ రంగం లేకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని చెప్పారు. బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యమయ్యాయన్నారు. 45 రోజులపాటు జరిగే 'భవిష్యత్తు గ్యారెంటీ'ని కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తారన్నారు. నాయకులు రంగస్వామి నాయుడు, బుద్ధారెడ్డి, ఆరేకల్లు రామకృష్ణ, అయ్యన్న, మాబాష, బాబు నాయుడు, అశ్వర్థ రెడ్డి, గణేకల్లు గ్రామ నాయకులు విరుపాక్షి, బంగారయ్య, అయ్యన్న పాల్గొన్నారు. అలాగే మండలంలోని మండగిరి పంచాయతీలో టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డెమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, వెంకట్రామన్ గౌడ్, సాధిక్ వలీ, టిడిపి జిల్లా తెలుగు యువత నాయకులు గుడిసె రామకృష్ణ, ఢణాపురం నాగిరెడ్డి, గిరిధర్, బాబురావు, రాఘవ, జమ్మన, నాగేంద్ర, భరత్, వీరేష్ పాల్గొన్నారు. **మంత్రాలయంలో** 'భవిష్యత్తుకు గ్యారెంటీ' హామీ పత్రాలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ప్రారంభించారు. రాఘవేంద్రస్వామి మధ్యారాధన సందర్భంగా రాఘవేంద్రుని దర్శించుకున్న ఆయన టిడిపి మండల అధ్యక్షులు పన్నగ స్వామి, నియోజకవర్గ పరిశీలకులు శివబాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి, బీసీ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, బీసీ జనరల్ సెక్రటరీ వట్టెప్ప గారి నరసింహులు, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బెస్త పవన్ కుమార్, సీనియర్ నాయకులు హండే హనుమంతు, వనికె నాగరాజు, సున్నం రామకృష్ణ, మేకల నరసింహ, శివ పాల్గొన్నారు. **నందవరం** టిడిపి కార్యాలయంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై సమావేశం నిర్వహించారు. టిడిపి మండల సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, ఖాసీం వలీ, చిన్న రాముడు, రైస్ మిల్ నారాయణ రెడ్డి, గోపాల్ మాట్లాడారు. టిడిపి మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. టిడిపి నాయకులు వీరేష్, దావీద్, రామన్న గౌడ్, రాఘవరెడ్డి, కొండయ్య, సాధిక్, పాల్గొన్నారు.



ఆదోనిలో మేనిఫెస్టోను వివరిస్తున్న మీనాక్షి నాయుడు



మహిళలతో మాట్లాడుతున్న గడిసె కృష్ణమ్మ, నాయకులు



మంత్రాలయంలో కరపత్రాలను విడుదల చేస్తున్న తిక్కారెడ్డి

వైభవంగా రాఘవేంద్రుని స్వర్ణ రథోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని స్వర్ణ పల్లకోత్సవం వైభవంగా సాగింది. రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యారాధన సందర్భంగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో స్వర్ణమయమైన రాఘవేంద్రస్వామి మూర్తిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమఠం ప్రాకారంలో భక్తుల జయజయ ధ్వనుల మధ్య ఘనంగా ఊరేగించారు.

బృందావనానికి మహా పంచామృతాభిషేకం

శ్రీరాఘవేంద్రస్వామి మూల బృందావనానికి పీఠాధిపతులు మహా పంచామృతాభిషేకం నిర్వహించారు. పూజారులు బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం బృందావనానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. బృందావనాన్ని స్వర్ణకవచాలతో, పట్టు వస్త్రాలతో, వివిధ పుష్ప హారాలతో అలంకరించారు. రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు పీఠాధిపతులు విశేష పూజలు నిర్వహించారు. శ్రీమఠం పూజా మందిరంలో, స్వర్ణ మండపంలో మూల రాములు, జయరాములు, దిగ్విజయరాముల మూర్తులకు పంచామృతాభిషేకము నిర్వహించారు.

టిటిడి పట్టు వస్త్రాలు, ప్రసాదం ఊరేగింపు



టిటిడి నుంచి తెచ్చిన పట్టువస్త్రాలను, ప్రసాదాలను ఘనంగా ఊరేగించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మేంద్ర ఆధ్వర్యంలో తీసుకొచ్చిన పట్టువస్త్రాలు శ్రీమఠం ప్రధాన ఆర్చి వద్దకు చేరుకున్న నేపథ్యంలో శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు స్వాగతం పలికారు. జెఇఒ వీరబ్రహ్మేంద్ర ఎస్‌కె.శ్రీనివాసరావుకు అప్పగించగా ఆయన తలపై పెట్టుకుని శ్రీమఠం ముఖద్వారం వరకు తెచ్చి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులకు అప్పగించారు. ఆయన కూడా పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూను తలపై పెట్టుకుని బృందావనం ముందు ఉంచి సమర్పించారు.

శ్రీమఠంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు

శ్రీరాఘవేంద్రస్వామిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు దినేష్ కుమార్, శివశంకర్ గౌడ్ దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం సహాయ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతిఆచార్ ఘన స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు.



ఆలయ ఆవరణలో ఉన్న ప్రదీప్‌రెడ్డి, నాయకులు

రాఘవేంద్రుని దర్శించుకున్న ప్రదీప్ రెడ్డి

శ్రీరాఘవేంద్రస్వామిని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి దర్శించుకున్నారు. శ్రీమఠం చేరుకున్న ఆయనకు శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వైసిపి మండల నాయకులు బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, రైల్వే అధికారులు పిసిఒఎం సికింద్రాబాద్ నాగ్యా నాయక్, గుంతకల్ సీనియర్ డిఒఎం శ్రవణ్ కుమార్, ఎస్ఎం ఆర్యాసునిక్, సిసిఐ నదీర్ షా, తుంగభద్ర స్టేషన్ మాస్టర్ సిద్ధారెడ్డి, సిబిఎస్ ఆర్ కాశీనాథ్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఉన్నారు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం. 5/2018

పి.మధుమోహన్. ...వాది

-Vs-

యస్.నరేష్ తండ్రి యస్.శ్రీనివాసులు,
ఇంటి.నెం.40/806-జి, శ్రీనివాసనగర్, కర్నూలు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ.1,57,766/-లు, ఇందు పైన 24% ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 19-10-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందు మూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

హెచ్.కె.జలంధర్,
డి.మహమ్మద్‌రఫీ,
జి.గోపాలక్రిష్ణయ్య,
పి.సత్యనారాయణరెడ్డి,
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం. 1155/2021

యం.డేవిడ్. ...వాది

(ఎదురు)

బి.బాలక్రిష్ణ తండ్రి లేట్ బాలనాగిశెట్టి,
వ్యాపారం, ఇంటి.నెం.78-27-బి-1,
క్రిష్ణనగర్, కర్నూలు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ.6,58,400/- లు, ఇందు పైన 24% ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాబట్టు కొనుటకు దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 03-10-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానింప బడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

హెచ్.కె.జలంధర్,
డి.మహమ్మద్‌రఫీ,
జి.గోపాలక్రిష్ణయ్య,
పి.సత్యనారాయణరెడ్డి
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.300/2023

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా,
(RASMECC) Kurnool,
Rep. by its బ్రాంచ్ మేనేజర్. ...వాది

-వర్సెస్-

శ్రీమతి వజ్రగిరి రంగమ్మ భర్త వజ్రగిరి పెద్దన్న,
ఇంటి.నెం.76-97-125-4, ఎరుకలవీధి,
వీకర్‌సెక్షన్‌కాలనీ, కర్నూలు.
...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

పైనెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీనుండి దావా మొత్తం రూ.1,86,089/- లు ఇందుపైన ముందు వడ్డీ, మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన అక్షేపణలు ఉన్న యెడల 06-10-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

యస్.షకీల్ అహ్మద్,
వాది పరం న్యాయవాది, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం. 1105/2022

డి.సైదాబీ. ...వాది

-Vs-

టి.నరసింహులు తండ్రి టి.వెంకటయ్య,
ఇంటి.నెం.36-36-11ఎ, కుమ్మరిగేరి,
కర్నూలు సిటి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ.94,633/-లు, ఇందుపైన వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినది. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 29-09-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంత రములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందు మూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

పి.మురళీధర్,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE, ADONI

H.M.O.P. No. 07/2023

Between :

1. C. Nagaveni @ Soujanya D/o. V. Suryam, D.NO 13-292/3, LB Street, Adoni.
2. Polimeru Hanvitha (Minas) D/o P. Srikanth, D.No. 13-292/3, LB Street,Adoni.

.... Petitioner

P.SREKANTH, S/o. Late Raju, D.No. 21/115, S.K.D Colony, IInd Road, Opposite to MLA House Adoni **.... Respondent**

SUMMONS

P. SRIKANTH, S/o Late Raja, D.No. 21/115, S.K.D Colony IInd Road, Opposite do MLA House, ADONI.

Where as the above named Petitioner has filed Divorce O.P. against you on Dt: 07/01/2023.

You are here by Summoned to APPEAR BEFORE this court on 5th day of September, 2023 at 10.30 A.M. in Person or through pleader and able to answer all material Questions relating to Divorce O.P and to produce on that day all the documents upon which you intend to rely in Support of your defencence.

TAKE NOTICE that, in default of your appearance this day, this O.P. will be decided in your absence by Setting you exparte.

"As per the orders of the Court"

Hearing Date: 05/09/2023.

T.S. YASASSWY, M.Com., LLM
Advocate for Petitioner
Adoni. Cell: 9491963330

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో

జి.ఓ.పి.నెం.6/2023

1. వాల్మీకి బజారి
2. శ్రీమతి చిట్యాల కొట్ల ప్రియ,
3. కుమారి వి.గాయత్రి
4. కుమరి వి.ప్రవల్లిక
5. కుమారి.వి.హరిచందన
6. వి.రామ్‌చరణ్. ...అర్జీదారులు

-వర్సెస్-

లేరు. ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కోడుమూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, క్రిష్ణగిరి మండలం, ఆగవేలి గ్రామ ప్రజలకు తెలియ జేయడమేమనగా పై నెంబరు జి.ఓ.పిలో అయిన వి.రామ్‌చరణ్ మైనర్ గార్డియన్‌గా 1వ అర్జీదారు అయిన వాల్మీకి బజారి తండ్రి వి.రమణ, ఇంటి.నెం.1-191, బి.సి.కాలనీ, పి.కోటకొండ గ్రామం, దేవనకొండ మండలం, కర్నూలు జిల్లా అనునతడు తనను గార్డియన్‌గా నియమించమని 6 అర్జీదారు మైనరు పేర ఉన్న షెడ్యూలు ఆస్తిని మైనరు సంరక్షణ కొరకు విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని 1వ అర్జీదారు అర్జీదాఖలు చేసినాడు. ఇందులో ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల 15-09-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule:- Land Situated at Kurnool District and Division, Kodumur Sub-Division, Krishnagiri Mandal, Agaveli village in Sy.No.126/2 to an extent of Ac.5.00 cents with in the following boundaries.
East : Land of Yerukala Maddilety
West : Land of Guddennagari Koulutlaiah.
North : Land of Ramlingi Sivanna.
South : Rastha.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

బి.దేవపాల్,
శ్రీమతి ఆర్. కరుణజ్యోతి,
అర్జీదారు పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం. 1155/2021

యం.డేవిడ్. ...అర్జీదారు/వాది

(ఎదురు)

బి.బాలక్రిష్ణ తండ్రి లేట్ బాలనాగిశెట్టి,
వ్యాపారం, ఇంటి.నెం.78-27-బి-1,
క్రిష్ణనగర్, కర్నూలు. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు/ప్రతివాదికి ఆర్డర్ 38 రూలు 5 సి.పి.సి ప్రకారం నోటీసులు

పై నంబరు దావాలో వాది దావా మొత్తము రాగోరి ప్రతివాదిపైన దావా దాఖలు చేసినాడు. ఇందులో దావా మొత్తమునకు పూచీగా షెడ్యూలు దాఖాలా ఆస్తిని హోల్‌జప్తి చేయమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 03-10-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

Schedule:-

Item No.1. Land having an Extent of Ac.0.22 cents situated in SY No.671 of Budavada village Limits. Marripadu Mandal,Udyagiri Sub-Regn of Sri Potti Sreeramulu Nellore Dist.
Within the following Boundaries :
East : Land of Nama Anil Kumar.
West : Bandi Rastha, North : Remaing Land of Vendor of the Respondent i.e. Raja Rural Agricultural Development Socity.
South : Land of Sardar Prathpal Singh.
Approximate Value : Rs.4,00,000/-. Name of the Land: Serimetta Land.

Item No.2. Plot No.22,Situated in Sy.No.183-A of Lakshimipuram village Panchayath, Dupadu village limits, New Sunrise Colony, Kurnool Division, Kallur Sub-Division, Kallur Mandal within the following Boundaries:
East : Plot No.23.
West : Plot No.21.
North : 30 feet's road.
South : Other land.
Approximate Value: Rs.2,00,000/-.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

హెచ్.కె.జలంధర్,
డి.మహమ్మద్‌రఫీ,
జి.గోపాలక్రిష్ణయ్య,
పి.సత్యనారాయణరెడ్డి,
అర్జీదారు/వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.





లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

ప్రాజెక్టుల నిర్మాణాల కోసం

ఐక్యపోరాటం

- రాష్ట్రంలో రివర్స్‌గేర్‌లో పాలన సాగుతుంది
- సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ
- సిపిఐ బస్సుయాత్రకు సిపిఎం, కాంగ్రెస్ సంఘీభావం

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

రాయలసీమ వెనకబాటు తనం పోవాలన్నా, రాష్ట్ర సస్యశ్యామలం కావాలన్నా ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలని అప్పుడే తాగు, సాగు నీటితోపాటు పరిశ్రమలు వస్తాయని రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల సాధనకోసం ఐక్యపోరాటాలు అవసరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని రక్షించండి–దేశాన్ని కాపాడండి నినాదంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ చేపట్టిన బస్సు యాత్ర నంద్యాలకు చేరిన సందర్భంగా శుక్రవారం నంద్యాల మున్సిపల్ టౌన్‌హాలులో సాగు నీటి ప్రాజెక్టులపై రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈసదస్సులో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నేతలు, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి తదితరులు మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జగన్ రెడ్డి ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. రాయలసీమ ప్రాంతంలో సాగు, తాగు నీరు కావాలని అప్పుడే ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయాన్నారు. కృష్ణా, గోదావరి నదులు అనుసంధానం కావాలని ఆ ప్రక్రియ జరగాలంటే పోలవరం పూర్తి కావాలన్నారు. పోలవరం పూర్తి చేయడానికి కేంద్రంతో మాట్లాడి నిధులు తేవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విఫలం చెందరన్నారు. చేతగాని దద్దమ్మ మన రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాల కోసం అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి రావాలని, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇసుక దోపిడీ చేస్తూ కేవలం మట్టి తీస్తున్నామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఇసుక దోపిడీలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.40 వేల కోట్లు కొల్లకొట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయని వైసిపి ప్రభుత్వం దోపిడీ దొంగల ప్రభుత్వమని విమర్శించారు. రాష్ట్రం రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసిందని, నవరత్నాలకు ఖర్చు పెట్టింది రూ.2.50 లక్షల కోట్లు కాగా మిగిలిన రూ.7.50 లక్షల కోట్లు ఎక్కడికి పోయాయాని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి ఏమాత్రం నిధులు కేటాయించలేదని, రాయలసీమలో అభివృద్ధి శూన్యమని జగన్ ప్రభుత్వంపై గఫూర్ మండిపడ్డారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారని, ఆయన కుమారుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాయలసీమ అభివద్ధి అవుతుందని ప్రజలు భావించారన్నారు. రాయలసీమ వెనుకబాటును పట్టించుకోకుండా రాయల సీమ ద్రోహిగా జగన్ మారారన్నారు. రాయలసీమలోని కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో హైకోర్టు కోసం ఒక్క సరైన లేఖ రాయాకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మిమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ వెనుకు బాటుకు ప్రాజెక్టులపైన పాలకులకు శ్రద్ద లేకపోవడమే కారణమని అన్నారు. శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టులను ఆధారం చేసుకోని రాయలసీమలో ఎస్ఆర్‌బిసి, తెలుగు గంగా, హెచ్ ఎన్ ఎస్ ఎస్, జి ఎన్ ఎస్ ఎస్, గోరుకల్లు తోపాటు కొన్ని రిజర్వాయర్లు నిర్మించి వాటి ద్వారా రూ.25 లక్షల ఎకరాలకు అందించాలన్నది లక్ష్యం కాగా, పాలకులు అసమర్ధత, నిర్లక్ష్యం, వారి స్వార్థ పూరిత రాజకీయాల వలన ఈ ప్రాంత ప్రజలు నష్ట పోతున్నరన్నారు. ఆంధ్రప్రదేశ్ పునరవ్యవస్తీకరణ లో భాగంగా ఎపికి కృష్ణా నది యాజమాన్యం బోర్డు రావాలన్నారు. కానీ తెచ్చుకోలేక పోతున్నా మన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్ట్ లకు 17 శాతం నిధులు కేటాయిస్తే టిడిపి 9 శాతం, వైసిపి ప్రభుత్వం 5 శాతంకు నిధులు తగ్గించిందన్నారు. ఆ నిధుల్లోకూడ 31 శాతమే ఖర్చు చేశారన్నారు.

రాలయసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన సమితి నాయకులు బొజ్జదశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాజెక్టులపై సమగ్రంగా వివరించారు. ప్రాజెక్టుకు ఎంత నీటి కేటాయింపులు ఉన్నాయో ఏ ప్రాజెక్టు కింద ఎంత సాగు జరుగుతుందో ఆయన పూర్తి వివరాలతో సదస్సులో వివరించారు. 305 జీవో తెచ్చి ప్రాజెక్టులకు మరమ్మతులు చేయకుండా పనులు నిలిపేశారన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుండి ఎంత నీరు వధాగా పోయిందో ఆయన లెక్కలు వేసి మరీ వివరించారు.కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాపకృద్దీన్ తదితరులు మాట్లాడారు. అంతకు ముందు నూనెపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి మున్సిపల్ టౌన్ హాల్ వరకు బస్సు యాత్ర తోపాటు సిపిఐ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు.





మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్, వేదికపై సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నేతలు, బొజ్జా దశరథ రామిరెడ్డి తదితరులు

కౌలు రైతులకు రూ.7.14 కోట్లు జమ

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగు చేసుకునే రైతులకు వరుసగా ఐదవ ఏడాది మొదటి విడతగా జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మందికి రూ.7.14 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వర్చువల్ ద్వారా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా కింద ఆర్థిక సహాయాన్ని జమ చేసే కార్యక్రమంలో ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జిల్లా కలెక్టర్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ ఛైర్మన్ పి.పి నాగిరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ ఛైర్పర్సన్ ఎస్వీ.విజయ మహేశ్వరి, ఏపియస్పిడీసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, నంద్యాల ఎంపిపి ప్రభాకర్, జెడ్పీటీసీ గోకుల్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ మాసం 7, 8 తేదీలలో కురిసిన భారీ వర్షానికి 504 హెక్టార్లలో పంట నష్టపోయిన 805 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద రూ.1.26 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. ఈ క్రాప్ బుకింగ్, పంటల బీమా ప్రీమియం, వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద పరికరాలు, నాణ్యమైన విత్తన సరఫరా, సీడ్ విలేజ్ ప్రోగ్రాం తదితర కార్యక్రమాల లబ్ధిని రైతులకు అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా అనేది రాష్ట్ర ప్రభుత్వం రూ.7500, కేంద్ర ప్రభుత్వం రూ.6000 విరాళంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధితో కలిపి సంవత్సరానికి 13,500 రూపాయల మొత్తాన్ని మూడు విడతలుగా ప్రతి సంవత్సరం రైతులకు అందచేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 9,521అర్హులైన కౌలు రైతులకు రూ.7.14 కోట్లు జమ చేశారన్నారు. అలాగే వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంట రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద అర్హులైన 805 మందికి రూ.1.26 కోట్లు జమ చేశారన్నారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో కౌలు రైతులకు పెద్ద ఎత్తున రైతు భరోసా ఆర్థిక లబ్దినిముఖ్యమంత్రి చేకూరుస్తున్నారన్నారు. ఈ ఏడాది జిల్లాలో 20వేల మంది కాలు రైతులకు సిసిఆర్సి కార్డ్స్ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ రైతుల కష్టాలు తీర్చాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి రైతు భరోసా కింద అర్హులైన ప్రతి రైతన్నకు ఆర్థిక లబ్ధిని చేకూరుస్తున్నారు. అనంతరం కౌలు రైతు సోదరులకు రైతు భరోసా, పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ మొత్తాల చెక్కును అందచేశారు.

అభివృద్ధే ధ్యేయం

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

సామాన్యులకు సంక్షేమం, అందరికీ అభివృద్ధి తమ ధ్యేయం అని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం అత్యాధునిక వసతులతో మారిన బస్ స్టాండ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ తమ చిన్నాన్న బుగ్గన రామ్మోహన్ విరాళంగా ఇచ్చిన స్థలమే ఈ బేతంచెర్ల బస్ స్టాండ్ అన్నారు. నేడు మళ్లీ ఇన్నాళ్లకు తన చేతుల మీదుగా ఆధునికీరించడం సంతోషమన్నారు. 4,500 మంది నిత్యం ప్రయాణం చేసే బేతంచెర్ల బస్టాండ్ కు సంబంధించి అదనపు బస్ సర్వీసులకు కూడా అనుమతించినట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. సీఎం పాదయాత్రలో హామీ ఇచ్చి నేడు దాన్ని నెరవేరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పరిషత్ ఛైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, బేతంచెర్ల ఎంపీపీ నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి,శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ ఛైర్మన్ రామచంద్రుడు, ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టిసి బస్టాండ్ ప్రారంభిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

భారాలను తగ్గించాలి

ప్రజాశక్తి- విలేకరులు

నందికొట్కూరు టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన, పెట్రోలు, డీజిల్ నిత్యవసర ధరలు, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నందికొట్కూరు మున్సిపాలిటీ 2, 3 ,9 సచివాలయాల ముందు కొణిదెల, నాగటూరు, మల్యాల గ్రామాల సచివాలయాల ముందు ఆందోళన చేసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరావు, సిపిఎం నాయకులు కే భాస్కర్ రెడ్డి, పి పకీర్ సాహెబ్ ,టి గోపాలకృష్ణ, బెస్త రాజు, కే మద్దిలేటి సోడా బిబి, ఆర్ జయ ఆధ్వర్యంలో ధర్నాలు చేసి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడి నిత్యవసర సరుకుల ధరలు పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పెరిగిపోయాయని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసి దళితులకు, గిరిజనులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తుని తొలగించే ప్రయత్నం జరుగుతోందన్నారు. మోడీ ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ఉన్న ఉద్యోగాలు తొలగిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్లో దెబ్బతిన్న పంటలకు ఎకరాకి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలోని బి ఆర్ ఆర్ నగర్ నందు గుడిసె వాసులకు పట్టాలిచ్చి, గుడిసె వాసులకు రోడ్లు వేసి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, మంచినీటి సదుపాయం కల్పించి, 15 సంవత్స రాలు నివాసం ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఈశ్వర్, లక్ష్మీదేవి ,నాగలక్ష్మి, పార్వతమ్మ, నారాయణ , కాసిం ,సుబ్బమ్మ, పకిరయ్య పాల్గొన్నారు. (మిగతా 6వ పేజీలో..)

ప్రజలపై పెరిగిన భారాలను తగ్గించాలని, పెరుగుతోన్న నిరుద్యోగం, విద్యుత్ చార్జీలను తగ్గించాలని, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే సమర భేరిని విజయవంతం చేయాలని సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ,వార్డు సచివాలయాల వద్ద భారీ



డోన్‌లో కరెంట్ బిల్లులను దహనం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు


డెంగ్యూ లక్షణాలతో బాలిక మృతి

ప్రజాశక్తి - కొత్తపల్లి

డెంగ్యూ లక్షణాలతో బాలిక మృతి చెందిన ఘటన కొత్తపల్లి మండలం ఎర్రమఠం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వడ్డె మేక వెంకటేశ్వర్లు రెండో కుమార్తె అవంతి (11) గత పది రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. స్థానిక పీహెచ్‌సీతో పాటు ఆర్ఎంపీ వైద్యుల వద్ద చికిత్సలు చేయించారు. అయినా జ్వరం తగ్గకపోవడంతో గురువారం రాత్రి వైద్యం కోసం ఆత్మ కూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. అక్కడ వైద్య పరీక్షలు చేస్తుండగానే బాలిక మృతి చెందింది. బాలిక మృతి చెందడంతో తల్లిదండ్రులు విలపించిన తీరు పలువురిని కలచివేసింది. విషయం తెలుసుకున్న ఎర్రమఠం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది హుటాహుటినా గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. గ్రామంలో పారిశుధ్య లోపం కారణంగానే రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



మృతి చెందిన బాలిక



మృతి చెందిన బెస్త విజయలక్ష్మి

యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకూరు గ్రామంలో ప్రేమ విఫలమై బెస్త విజయలక్ష్మి (22) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు నందివర్గం ఎస్సై రామాంజనేయరెడ్డి శుక్రవారం తెలిపారు. పలుకూరు గ్రామానికి చెందిన బెస్త విజయలక్ష్మి అదే గ్రామానికి చెందిన యువకుని ప్రేమించి ప్రేమలో విఫలమై జీవితంపై విరక్తి చెంది ఆగస్టు 31వ తేదీ రాత్రి ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. తాము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో తలారి మృతి

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని సంఘ పట్నం గ్రామానికి చెందిన తలారి వెంకటరత్నం (60) గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. రెవెన్యూ అధికారులు శుక్రవారం గ్రామానికి చేరుకొని మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.



భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడాలి



మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల వెంకట్ సిఐటియు

ప్రజాశక్తి - బేతంచర్ల

భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును కాపాడాలని ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బేతంచర్ల పట్టణంలోని భవాని మాల కార్మిక సంఘం కార్యాలయం నుండి స్టేట్ బ్యాంక్ రోడ్డు సత్రం పాత బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గృహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ బిల్డర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. బాల వెంకట్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు జిల్లా నాయకులు వైవి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ బోర్డు నిధులు రూ.1280 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అవసరాలకు వాడుకొని కార్మికులకు మొండి చేయి చూపించదన్నారు. ఈ విషయమై అనేక దఫాలు ప్రభుత్వానికి మొరపెట్టు కున్నప్పటికీ ఏమాత్రం ఖాతరు చేయకుండా కార్మికులను నిర్బంభం చేసి అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. గత ప్రభుత్వం హయాంలో భవన నిర్మాణ కార్మికుల పోరాటాలకు మద్దతు ఇచ్చిన సిఎం జగన్ పునరాలోచించాలని కోరారు. అనంతరం కార్డు పొందిన ప్రతి కార్మికునికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ క్లయిములను విడుదల చేయాలని, ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులను తిరిగి బోర్డుకి జమ చేయాలని, వినతిపత్రాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి సమర్పించారు. మంత్రి స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో ముఖ్యమంత్రితో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్య, ఎస్ కే బాష, సిఐటియు నాయకులు రషీద్, సమోసా వలి, మాసూం వలి, షేక్ షా, కుమార్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అక్రమ ప్రాజెక్ట్‌లను అడ్డుకోవాలి

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్. తులసి రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

శ్రీశైలం ప్రాజెక్ట్ ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నాలుగు ప్రాజెక్ట్‌లను నిర్మిస్తోందని ఆ ప్రాజెక్టులను ఎపి ప్రభుత్వం అడ్డుకోవాలని, లేకుంటే రాయలసీమ జిల్లాలతోపాటు, నెల్లూరు, ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాలో కొంతప్రాంతం ఎడారిగా మరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్. తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన రావు, పట్టణ అధ్యక్షులు చింతలయ్యాలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణా పరివాహక ప్రాజెక్టల గురించి పవర్ పాయింట్ ప్రజెంట్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టులు ఏవిధంగా నిర్మిస్తుందో వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిర్ శ్రీశైలం ప్రాజెక్ట్‌ను ఆధారం చేసుకోని నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌లకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్ట్‌కు 30 టీఎంసీలు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంకు 25 టీఎంసీలు ఉండగా అదనంగా మరో 15 టీఎంసీలు తీసుకునేల నిర్మాణం, వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌కు 19.6 టీఎంసీలు మొత్తం నాలుగు ప్రాజెక్ట్‌లకు కలిపి 154 టీఎంసీలు సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను అక్రమంగా నిర్మిస్తుంటే వాటిని అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రి ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శి ంచారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి కృష్ణా ట్రిబ్యునల్ బోర్డు నుండి గాని, కేంద్ర ప్రభుత్వం నుండి గాని ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఈ ప్రాజెక్ట్‌లు పూర్తయితే రాయలసీమ, నెల్లూరు వంటి ప్రాంతాలు ఎడారిగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. జల విద్యుత్ ఉత్పత్తికి, తాగు నీటికి ఇబ్బంది ఏర్పడబోతుందన్నారు. దాదాపు 50 లక్షల ఎకరాలకు సాగు నీరు ఉండదని, కొత్త పరిశ్రమలు రావని, ఎపి తారు ఎడారిగా మా రాబోతుందని తులసి రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా సిఎం జగన్ తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్ట్‌లను అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రాజెక్టులపై ప్రంజెంటేషన్ ఇస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి

బిజెపి, వైకాపాలు రాహు కేతువులు



మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి

ఆళ్లగడ్డ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రాహు కేతువులుగా దాపురించాయని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి విమర్శించారు. స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ఎరువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. మోడీ పాలనలో గతంలో ఎన్నడు లేని స్థాయిలో నిరుద్యోగం పెరిగిందన్నారు. మణిపూర్‌లో మానవ ఇతిహాసంలోనే కనివిని ఎరుగని విధంగా మారణ హెూమం జరిగిందన్నారు. మోడీ పాలనలో ప్రజలకు అచ్చే దిన్ బదులు, చచ్చే దినాలు వచ్చాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకొని పోయిందన్నారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావలసిన చారిత్రక ఆవశ్యకత ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు రాజ్యాంగ సవరణలు చేసి జమిలి ఎన్నికలకు తేవాల్సిన ఆవశ్యకత కనిపించడం లేదన్నారు.ఈ సమావేశంలో ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగోడ్ల హుస్సేన్ బాషా, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ శంసుల్ హాక్, ఆళ్లగడ్డ కోఆర్డినేటర్ చాకలి పుల్లయ్య, పసుపులేటి లక్ష్మి నరసింహుడు, నాగయ్య, పాపాజి, శ్రీనివాసులు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సంజీవ కుమార్, చాంద్ భాషా,దస్తగిరి, అమీర్, సుబ్బరాయుడు, వలి, శివలింగారెడ్డి, హుస్సేన్ బాషా, హరుణ్ రషీద్ ,నరసింహ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం పరిధిలోని లలితాంబిక వ్యాపార సముదాయం లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన 14 దుఖనాదారులకు బాధితులకు దేవస్థానం ట్రస్ట్ బోర్డు తరపునుండి 1,40,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి లవన్న లు కలిసి శుక్రవారం నాడు అందజేశారు. ముందుగా ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని అక్కడ బాధితులను పరామర్శించారు. అనంతరం జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరిగిన ప్రమాదం పై నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం నుండి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేవస్థానం పరిధిలోని ప్రతి దుకాణదారుడు ఫైర్ సేఫ్టీ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణాలు కోల్పోయిన వారికి వెంటనే త్వరితగతిన వీలైనంత త్వరగా దుకాణాలు తయారు చేయించి ఇవ్వాలని దేవస్థానం అధికారికి సూచించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి లావణ్య మాట్లాడుతూ వాణిజ్య సముదాయాలను పర్యవేక్షించేందుకు ఇద్దరు సెక్యూరిటీ గార్డులతో మొబైల్ టీంను ఏర్పాటు చేస్తామన్నారు.

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రూ.1.40 లక్షల ఆర్థిక సాయం

శ్రీశైల దేవస్థానం పరిది లో నీ లలితాంబిక షాపింగ్ కాంప్లెక్స్ అగ్ని ప్రమాద ఘటనను శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి శుకరవారం నాడు పరిశీలించి తన వంతు సహాయంగా రూ.1.40 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం అగ్ని ప్రమాదం లోనష్ట పోయిన వారికి తగిన నష్ట పరిహారం అందించి, అద్దె మినహాయింపు ఇవ్వాలని డిమాండ చేశారు. ప్రతి షాప్‌లో ఫైర్ సేఫ్టీ పరికరాలు దేవస్థానం ఏర్పాటు చెయ్యాలని అన్నారు.




ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్న టిడిపి నాయకులు

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన టిడిపికి చెందిన 11 కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో శుక్రవారం వైసిపిలో చేరారు. కలుగొట్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గడ్డం బ్రహ్మనందరెడ్డి, వెంకటేశ్వర్లు,రాజు, బాలు, మద్దులేటి, ఆదినారాయణ, మద్దిలేటి, రాముడు, నాగయ్య, రామచంద్రుడు, రామ సుబ్బయ్యలు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను కులమతాలకు పార్టీలకు అతీతంగా అందిస్తూ ఉండడంతో ఆకర్షితులై పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచీ రెడ్డి మధు సుధన్ రెడ్డి,కలుగొట్ల గ్రామ వైసిపి నాయకులు మాచి రెడ్డి సుధాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ సత్తార్,మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

3న ఎస్‌సి ఎస్‌టి పరిరక్షణ సమావేశం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్/అర్బన్

ఎస్‌సి ఎస్‌టి పరిరక్షణ సమావేశానికి దళిత, గిరిజన నేతలు హాజరు కావాలని ఎపి దళిత బహుజన ఐక్య కార్య చరణ సమైక్య సంఘం గౌరవ అధ్యక్షులు మేకల లింగ స్వామి, గిరిజన ప్రజా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ర వర్ణాలా చేతిలో చితికి పోతున్న దళితుల రక్షణ కోసం నంద్యాల పట్టణంలోని పాత సూరజ్ హోటల్‌లో ఈ నెల 3న దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఎస్సి , ఎస్ టి పరి రక్షణ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. నందికొట్కూరులో దళిత ఎమ్మెల్యేను గౌరవించకుండా ఆ నియోజకవర్గంలో అన్ని పదవులు అగ్రవర్ణాల నాయకుడు చెప్పిందే వేదం అంటూ వ్యవహరిస్తూ, కనీసం ప్రారంభోత్స వాలకు ప్రమాణస్వీకారోత్సవాలకు పిలవకపోవడం దారుణం అన్నారు. ప్రతి ఒక్క దళిత గిరిజన సంఘాల నాయకులు హాజరై ఈ సమావేశాల్లో తమ అభిప్రాయాలను వ్యక్త పరచాలని కోరారు.


శాశ్వత భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్,గంధం రాఘువరెడ్డి తాసిల్దార్ రవీంద్ర ప్రసాద్, తదితరులు

రైతు సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘువరెడ్డి

ప్రజాశక్తి - రుద్రవరం

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘువరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టి లింగం దిన్నె, శ్రీరంగాపురం, గ్రామాల్లోజగనన్న శాశ్వత భూహక్కు భూ సురక్ష పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. నేడు ప్రతి రైతు తమ భూమికి సొంత హక్కుదారును చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీంద్ర ప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ మహబూబ్ బాషా, విఆర్ఓలు పుల్లయ్య, ఓబయ్య, నరసింహ, కార్యదర్శి హరిబాబు, సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ, నారాయణరెడ్డి,ఎంపీటీసీ రామచంద్రారెడ్డి,వైసిపి నాయకులు సింగతల మోహన్ రెడ్డి, హరి నారాయణ, వెంకటసుబ్బయ్య, నంద్యాల శేఖర్ రెడ్డి, పాపన్న, జల్లి రమణ, మధు, తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్నరైతులు

9 గంటల విద్యుత్‌ను ఇవ్వాలి

ప్రజాశక్తి - పాములపాడు

9 గంటల విద్యుత్ ఇవ్వాలని పాములపాడు, లింగాల, ఇస్కాల గ్రామాల రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర ప్రధాన రహదారి గుంటూరు కర్నూలు రహదారిపై రైతులు శుక్రవారం రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగు యువత అధ్యక్షుడు మధు కృష్ణ, బిఎస్పీ పార్టీ నాయకులు స్వాములు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయని విద్యుత్ కోతలతో నీళ్లు పెట్టుకునేందుకు కూడా వీలు లేకుండా పోయిందన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి : ఐఎఫ్‌టియు

శ్రీశైలం ప్రాజెక్ట్ : సకాలంలో వర్షాలు పడక ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం విద్యుత్ కోతలు విధించకుండ విద్యుత్ చార్జీలు తగ్గించాలని శ్రీశైలం ప్రాజెక్టు స్థానిక ఆటోనగర్ నందు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతులకు 9 గంటల విద్యుత్‌ను ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వాన్ని విద్యుత్తు సబ్ స్టేషన్ ఖరీఫ్ సీజన్లో సరైనటువంటి వర్షపాతం నమోదు కాక వేసినటువంటి పంటలు ఎండిపోయి రైతులు విలవిల లాడుతుంటే ఒకవైపు బోరు బావుల కింద సాగు చేసి నటువంటి పంటలకు సమయానికి కరెంటు లేక కరెంటు కోతలతో బోరు బావుల క్రింద సైతం పంటలు ఎండి పోతున్న ప్రభుత్వం నిమ్మకు నీరేత్తి నట్టు వ్యవహరిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు స్థానిక నాయకులు ఏ. బెనహర్, వై.శ్రీను,పి.మల్లికార్జున,వెంకటేశ్వర్లు ఎస్. కే. వలి. బాబు, సమదు, పృథ్వీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లి : గ్రామాల్లో ఉన్న రైతులకు ప్రభుత్వం ఇస్తున్న కరెంటు 9 గంటలు ఇస్తూ ఇస్తున్న కరెంటులో కోతలు లేకుండా ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ ఆర్ రమణ రైతు సంఘం నాగంపల్లి శాఖ కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. కొక్కెరంచ గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు వినతి పత్రం ఇచ్చారు. మండల కమిటీ కార్యదర్శి రవి రైతులు, పలువురు ఉన్నారు.


కొత్తపల్లి : అధికారులకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అర్హులైతే చాలు నేరుగా ఇంటికే పింఛన్ :చైర్మన్

ప్రజాశక్తి-నందికొట్కూరు టౌన్

అర్హులై ఉంటే చాలు నేరుగా ఇంటివద్దకే పింఛన్ వస్తుందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జై కిసాన్ పార్కు నందు శుక్రవారం నాడు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ పి.కిషోర్, వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి ఆధ్వర్యంలో కొత్త ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పరిధిలో కొత్తగా మంజూరైన 179 వృద్ధాప్య, వితంతు, తదితర పించన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫించన్లు మంజూరు కావాలంటే చేతులు తడపాల్సి వచ్చేదని, కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే వచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిం చడం జరుగుతుందని అన్నారు. అనంతరం సీయం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కో- ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ లు అబ్దుల్ హమీద్ మియ్య, పి.చాంద్ భాష, అబ్దుల్ రవూఫ్, మనపాడు అశోక్, లాలు ప్రసాద్, వైసిపి నాయకులు ఉస్మాన్ బేగ్, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, శాలి బాష, కురువ శ్రీను, ఆర్ట్ శ్రీను, ఫించన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో 132 మందికి కొత్త పింఛన్లు

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలం పరిధిలో 132 నూతన పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. వితంతువులు 57 మందికి, వికలాంగులు 15 మందికి, వృద్ధాప్య పెన్షన్లు 56, అభయహస్తం నలుగురికి కలిపి మొత్తం 132 పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు. పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఆయా గ్రామాల సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు అవుతాయన్నారు.



416 కొత్త పింఛన్లు మంజూరు


చాగలమర్రి : మండలంలో ఇప్పటివరకు 6250 పింఛన్లు పంపిణీ చేస్తుండగా ప్రస్తుతం అదనంగా మరో 416 కొత్త పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీవో మహబూబ్ దోలా తెలిపారు. చాగలమరి పట్టణంలోని 1,2,3,4,5 సచివాలయాల పరిధిలో కొత్త పింఛన్లు వచ్చిన లబ్ధిదారుల ఆధార్ తదితర ధృవపత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా మంజూరైన 416 పింఛన్దారులకు ఈనెల 4, 5 తేదీల్లో సొమ్మును పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు కార్యక్రమంలో ఈవో ఆర్ డి సుదర్శన్ రావు వెల్ఫేర్ అసిస్టెంట్లు సుజాత, వెంకటయ్య, హుసేనయ్య, వసుంధర, నాగవేణి, సచివాలయ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరంకు 359 కొత్త పెన్షన్లు

రుద్రవరం : రుద్రవరం మండలానికి కొత్తగా 359 పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో మధు సూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రుద్రవరం మండలానికి మొదటి విడతగా 140 రెండు విడుదల 219 మొత్తం 359 పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు.

167 కొత్త పెన్షన్లులు

కొలిమిగుండ్ల : మండల పరిధిలోని గ్రామాలకు 167 పించన్లు కొత్తగా మంజూరు అయ్యాయని ఎంపీడీవో జీవీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలం సంబందించి 167 కొత్తగా మంజూరైనా వైస్సార్ పెన్షన్ కానుక కింద మంజూరయ్యా యని కొలిమిగుండ్ల మండలానికి మరో 220 పించన్లు వెరిఫికేషన్‌కు రావడం జరిగిందని వాటిని వెరిఫికేషన్ చేసి పంపిస్తే 5వ తేదీ తర్వాత వారికి మంజూరు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన కోటపాడు, బి తాడిపత్రి, యర్రగుడి,నందిపాడు గ్రామాల్లో పర్యటించి పెన్షన్‌లను వెరిఫికేషన్ చేశారు. యర్రగుడి గ్రామంలో ఎస్‌సి కాలనీలా జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. నందిపాడు సచివాయాన్ని తనిఖీ చేసి శానిటేషన్ చేయించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఎర్రగుడి వైసిపి నాయకులు కంబగిరి స్వామి సచివాలయ సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మహానంది

శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.13,60,000 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి స్వగహం నందు శుక్రవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికముగా ఆరోగ్య శ్రీలో ఎక్కువ జబ్బులు చేర్చారని, ఆరోగ్య శ్రీ వర్తించని జబ్బులకు ఆర్థిక సహాయం కొరకు లబ్ధిదా రులు దరఖాస్తు చేసుకోగానే సీఎం సహాయ నిధి నుండి లబ్ధిదారులకు చెక్కులు మంజూరు అవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మహానంది మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, బాధితులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్‌డిఒ

రీ సర్వేకు సహకరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పాములపాడు

భూ రీసర్వేకు రైతులు సహకరించాలని ఆత్మకూరు ఆర్డీవో దాసు కోరారు. మూడో విడత రీసర్వే మండలంలోని భానుముక్కల, ఇస్కాల, మద్దూరు, వానాల గ్రామాలలో నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఆర్డీవో దాసు, తాసిల్దార్ రత్న రాధిక హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ వీఆర్వోలు,సర్వేర్లు రి సర్వేకు వచ్చినప్పుడు వారికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు రైతులు పాల్గొన్నారు.


పింఛన్ ఇస్తున్న చైర్మన్

డోన్‌లో కొత్త పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలో కొత్తగా మంజూరయిన పెన్షన్లను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేశ్, కమిషనర్ వెంకటరామిరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. కొత్తవారికి ఉన్న అడ్డంకులను తొలగించి పెన్షన్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు, ఆర్థికశాఖమంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌కుకు పెన్షన్లు పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు. డోన్ పట్టంలోని ఏడో సచివాలయంలో ముఖ్యమంత్రి చల్లని చలువతో ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెలలో కొత్తగా 221 పెన్షన్లు మంజూరు చేశారు. చాలా కాలంగా కొత్త పెన్షన్‌కు అర్హత ఉన్నా కొన్ని చిన్న పాటి పొరపాట్ల వలన వారికి పెన్షన్ పంపిణీ జాప్యం జరుగుతూ వచ్చిందన్నారు. ఈ సమస్యను ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ చొరవతో శుక్రవారం 111 మందికి కొత్త పెన్షన్ మంజూరు చేశారు. మిగిలిన వారికి రీ వెరిఫికేషన్ చేసి మూడు రోజుల్లో ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, కౌన్సిలర్ బుర్రు రమాదేవి , వైసిపి నాయకులు సతీష్ , బుర్రు శ్రీధర్ నాయుడు, జనార్ధన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోరుముద్దలో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

జగనన్న గోరుముద్దలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి అని ఎంఇఒ రాజయ్య సిబ్బందికి సూచించారు. కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని ఎంఇఒ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారు ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలోపమైన భోజనాన్ని అందిం చకూడదని, అందించినచో వారిపైన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



టిడిపితోనే రాష్ట్రానికి భవిష్యత్ : బిసి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బనగానపల్లె టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారంగ్రామంలో మండలంలోని మదనంతపురం, ఎస్ చెన్నంపల్లి గ్రామాలలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొని మేనిఫేస్టోను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మదనంతపురం నంద్యాల ప్రసాద్ కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంకిరేణి పల్లెలో.. పగిడ్యాల : మండలంలోని సంకిరేణి పల్లె గ్రామంలో శుక్రవారం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. టిడిపి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమ ంలో టిడిపి నాయకులు పుల్యాల వాసు రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, జయసూర్య, కుమార్ రెడ్డి, మురళి రెడ్డి, కుమ్మరి ఎల్లయ్య, నాగరాజు, పగడం శేఖర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **బేతంచర్ల :** మండల పరిధిలోని గోరుమానుకొండ తండాలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో బూత్ కన్వీనర్ హనుమంతు నాయక్, గోరుమానుకొండ ఆంజనే యులు, తెలుగు యువత నాయకులు లోకేష్ నాయక్, జయ నాయక్, రవి నాయక్, ఎర్రన్న నాయక్, దేవ నాయక్, లోక్ నాయక్ పాల్గొన్నారు.


టిడిపి మేనిఫెస్టో వివరించిన బీసీ జనార్ధన్ రెడ్డి

భారాలను తగ్గించాలి

(5వ పేజీ తరువాయి..) నంద్యాల : అధిక ధరలకు వ్యతిరేకంగా, నిరుద్యో గులకు ఉద్యోగాలు ఇవ్వాలి, కరెంటు చార్జీలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. నంద్యాల పట్టణంలోని వార్డు సచివాలయాల ఎదుట ధర్నా నిర్వహించి ఆయా సచివాలయాల అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. కిట్టయ్య, సత్యం, రమేష్, ఖాసిం కార్యకర్తలు పాల్గొన్నారు.

42వ వార్డు సచివాలయం దగ్గర పెంచిన కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలని బిల్లులను దహనం చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, నాయకులు భాను ,సురేషు, చిరు, శ్రీను, ఆది వెంకట, తదితరులు పాల్గొన్నారు.

డోన్ : సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, కె.నాగరాజుల ఆధ్వర్యంలో పట్టణంలోని 5,6,13,15 సచివాలయాల ముందు, శ్రీరామ్ నగర్ శాఖ కార్యదర్శి షమీం బేగం,తారకరామ నగర్ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా, సిఐటియు మండల కోశాధికారి నాగమద్దయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి అధ్యక్షతన పలు ప్రాంతాల్లో ఆందోళనలు నిర్వహించి అధికారులకు మెమోరాండాలు అందజేశారు.

- సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్,కోయలకొండ నాగరాజు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరుద్యోగం,విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని ప్రజల నుంచి సేకరించిన సంతకాలను ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా సచివాలయంలో ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు సుధాకర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జే.అశోక్, ఐద్వా నాయకురాలు అమృత, షబానా డివైఎఫ్ఐ నాయకులు రామలింగ, శీను, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** మండలంలోని కురుకుంద, కరివేన, బాపునంతపురం, నల్లకాల్వ సచివాలయాల దగ్గర అధికారులకు మెమోరాండాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు మాబాష, సి. వెంకటేశ్వర్లు, పి. సుధాకర్, వీరన్న, నాగేంద్రబాబు, ప్రసాదు,, రాజు, పుల్లయ్య,నూర్‌భాషా, వెంకటసుబ్బయ్య,రమేష్ పాల్గొన్నారు. **ఆత్మకూరు పట్టణంలో..** సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు జి నాగేశ్వరావు షేక్ ఇస్మాయిల్ సీనియర్ నాయకులు ఏం రజాక్, తదితరులు ఆత్మకూరు పట్టణం లోని పలు వార్డు సచివాలయాల అడ్మిన్‌లకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే నిరసనలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పాములపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండలంలోని చెలిమిల్ల, ఇస్కాల, భానుముక్కల, రుద్రవరం, పాముల పాడు సచివాలయాల ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భ ంగా సిపిఎం సీనియర్ నాయకులు బి రామేశ్వరం, మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వరరావు, బాలయ్యలు మాట్లాడుతూ పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గించాలని, పాములపాడును కరువు మండలంగా ప్రకటించాలని, నష్టపరిహార నివేదిక ప్రభుత్వం చేపట్టాలని, కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, ఆనంద్ గౌడ్, ఎంసి నారాయణ, తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్:** సిపియం జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న ఆధ్వర్యంలో సుండిపెంట గ్రామ పంచాయతీ 2వ సచివాలయం పంచాయతీ కార్యదర్శి బాలు నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. సిఐటియు మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు, పార్టీ శాఖ కార్యదర్శిలు యం మల్లికార్జున, నాగ వెంకటేష్, ఎ.రాము, క్రిష్మా పాల్గొన్నారు. **పగిడ్యాల:** మండలంలోని పగిడ్యాల నెహ్రూ నగర్, సంకిరేణి పల్లె గ్రామాలలోని సచివాలయాల ఆవరణలో ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం సమర్పించారు. సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఈశ్వరమ్మ, లక్ష్మన్న, మునిస్వామి, రాముడు, పెద్ద ఏసన్న, తిక్క స్వామి, దానమ్మ, మధు, ప్రభాకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** సిపిఎం పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వై ఎల్లయ్యల ఆధ్వర్యంలో బేతంచర్ల పట్టణంలోని ఆయా సచివాలయాల ముందు ఆందోళన చేసి వినతి పత్రాలు సమర్పించారు. సిపిఎం టౌన్ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు వై ఎల్లయ్య, బి రామాంజనేయులు, సేభ రాణి, ఎస్. గుల్జార్ బి సంజీవ నాయుడు, మధు శేఖరు, కాజా భాష, స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

- సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఆర్.ఈశ్వరయ్య, సిపిఎం సీనియర్ నాయకులు వి.సబ్బరాయుడుల ఆధ్వర్యంలో ఆర్.ఎస్. రంగాపురం గ్రామ వార్డు సచివాలయం ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు. నాయకులు ఎన్.తిమ్మయ్య,కె.రాముడు, తదితరులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూర్ : సిపిఎం బండి ఆత్మకూరు గ్రామ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సచివాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, మండలం నాయకులు రాజు, తదితరులు అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. **వెలుగోడు :** మండలంలోని సిఐటియు కార్యాలయం నుండి వెలుగోడు సిఐటియు మండల అధ్యక్షుడువి నాగమోహన్, కెవిపిఎ జిల్లా కార్యదర్శి కే రామదాసు, జిల్లా అవాజ్ నాయకులు మహ్మద్ రఫీలు కలిసి ర్యాలీగా బయలుదేరి వెలుగోడు మండలంలోని ఐదు సచివాలయాలకు అర్జీలు ఇచ్చారు. ఇస్మాయిల్, మదార్ వలి, ఖాదర్ బాషా, లింగన్న, సుధాకర్, రహంతుల్లా, జి బాష, నూరుల్లా, నాగరాజు, రామకష్ణ మరియు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.


నందికొట్కూరు టౌన్ : వినతి పత్రం ఇస్తున్న నాయకులు


ఆత్మకూరులో..


బండి ఆత్మకూరులో


నంద్యాలలో..